

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజవకవర్గ పరిధిలో సిఎం సహాయ నిధి కింద 12 మంది బాధితులకు శుక్రవారం రూ.25.50లక్షల ఫండ్ చెక్కులను పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అన్ని రకాల సేవలకు ఉచితంగా వైద్యం అందిస్తుందన్నారు. పథకం ద్వారా వైద్య సేవలు అందని వారు ఎవరైనా ఉంటే అలాంటివారు ఆర్థికంగా నష్టపోకుండా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం పేద ప్రజలను అన్ని విధాలా ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు వేమారెడ్డి, బయపురెడ్డి, పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి అక్బర్ సలీం, మండల నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకూ సమన్యాయం

- అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి ఫరూక్





జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి, కలెక్టర్



స్వాతంత్య్ర వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

ప్రజాశక్తి - కడప అర్బన్

అన్ని వర్గాలకు సమన్యాయం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినూత్నంగా ఆలోచించి అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కలిగించేలా సూపర్‌సిక్స్‌తో పాటు సంక్షేమ పథకాలను రూపొందించారని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించారు. జాతీయ జెండాను ఎగురువేశారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించి తమ ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా అర్పించి మనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యం ప్రసాదించిన త్యాగమూర్తులకు అంజలి ఘటిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఈ నెల 15 నుంచి మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ఆర్‌టిసి బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రారంభించామని తెలిపారు. 462 బస్సులను ఉచిత బస్సు ప్రయాణానికి జిల్లాలో కేటాయి ంచామని పేర్కొన్నారు. దీపం- 2 పథకం ద్వారా ప్రతి ఇంటికి ఏడాదికి ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3,82,802 కుటుంబాలకు దాదాపు రూ.29.42 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యను ప్రోత్సహించడానికి కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటున్నారో అంత మందికి రూ.15వేలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు వ్యవసాయ పెట్టుబడి కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 252 ఉపాధ్యా పోస్టులను భర్తీ చేస్తున్నామని తెలిపారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. చేనేత దస్తులపైన 5శాతం జిఎస్‌టి మినహాయింపు పథకం, త్రిఫ్ట్ నిధులు మంజూరు పథకాలను ప్రారంభించామని పేర్కొన్నారు. రాయలసీమ వాసుల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చే దిశగా కుటమి ప్రభుత్వం మరో ముందడుగు వేసి జమ్మలమడుగు మండలం సున్నపురాళ్ల పల్లె వద్ద జెఎస్‌డబ్ల్యూ ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనుల పై దృష్టి పెట్టామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసల నివారణకు ఉపాధి నిమిత్తం కుటుంబానికి 100 రోజులు తక్కువ కాకుండా నైపుణ్యత అవసరం లేని ఉపాధిని కల్పించడంతో సుస్థిరమైన ఆస్తులను సృష్టించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ ఆర్థి సంవత్సరంలో ఇప్పటివరకు నిర్దేశించిన 45లక్షల పని దినాలకు 59.90 లక్షల పని దినాలు కల్పించి 133.11 శాతం పురోగతిని సాధించి లక్ష్యాన్ని అధిగ మించామని చెప్పారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద 2025-26 విద్యా సంవత్సరానికి 2వేల పాఠశాలల్లో 1,19,233 మంది విద్యా ర్థులకు, 20 జూనియర్ కళాశాలల్లో 5,186 మంది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాను సమర్థవంతమైన పాలనను అందిస్తున్న కలెక్టర్ డాక్టర్ శ్రీధర్, శాంతిభద్రతలనునిరంతరం కాపాడుతున్న ఎస్‌పి అశోక్‌కుమార్, జెసి అదితి సింగ్, న్యాయమూర్తులకు ప్రజలకు, మీడియాకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాను, రాష్ట్రాన్ని దేశాన్ని ప్రపంచ పటంలో ఉన్నతంగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



స్వాతంత్ర్య సమరయోధుడి కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న మంత్రి



ఆకట్టుకున్న పర్యాటక శకటం



మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న పోలీసులు



వస్త్రాలను పరిశీలిస్తున్న ఫరూక్



జాగిలాన్ని అభినందిస్తున్న మంత్రి ఫరూక్





ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం
స్త్రీశక్తి పథకం ప్రారంభోత్సవంలో మంత్రి ఫరూక్



పథకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి, ఎమ్మెల్యే

ప్రజాశక్తి- కడప అర్బన్

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని శుక్రవారం మధ్యాహ్నం కడప ఆర్‌టిసి బస్టాండు ఆవరణలో ప్రారంభం అయింది. కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, రాష్ట్ర ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవిలతో కలిసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రత్యేకంగా అలంకరించిన పలు బస్సులను మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా అనంతరం స్త్రీ శక్తి పథకంలో భాగంగా జిల్లాలో మొట్టమొదటగా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి సద్వినియోగం చేసుకున్నారు. సూపర్-6 పథకాల అమలులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడలోని ఎన్టీఆర్ బస్ స్టేషన్‌లో పథకాన్ని లాంఛనంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కార్యక్రమంగా కడప ఆర్‌టిసి బస్టాండు ఆవరణలో జిల్లా యంత్రాంగం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమలు చేశారు. **మైదుకూరు రూరల్ :** మైదుకూరు నియోజకవర్గంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందించే స్త్రీశక్తి పథకాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఎమ్మెల్యే మహిళా ప్రయాణికులకు టిక్కెట్లు ఇచ్చి మొదటి బస్సు సర్వీస్‌ని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మైదుకూరు ఆర్‌టిసి డిపో మేనేజర్, సిబ్బంది, ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని జమ్మలమడుగు శాసనసభ్యులు చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పాత బస్టాండ్‌లో స్త్రీ శక్తి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. అనంతరం టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి, జనసేన కో-ర్డినేటర్ నల్లంసెట్టి నాగార్జున, డిపో మేనేజర్ స్త్రీ శక్తి పథకం ఉద్దేశించి ప్రసంగించారు. ముందుగా ఆర్‌డిఒ సాయి శ్రీకి మొదటి ఉచిత టికెట్టు కొట్టి కూటమి నేతలు అందజేశారు. **పులివెందుల టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్రీ శక్తి పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం పులివెందుల బస్టాండ్‌లో ఉచిత సర్వీసును ఎమ్మెల్సీ, డిఎం రామకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి, ఆర్‌డిసి యూనియన్ నాయకులు మనోహర్ రెడ్డి , టిడిపి నాయకులు మైసూరా రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



ఉచిత బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆది, భూపేష్‌రెడ్డి

ఘాట్ రోడ్డులలోనూ ఉచిత బస్ సర్వీసులు : ఎమ్మెల్సీ

ఘాట్ మార్గాల్లో బస్సులకు ఉచిత సౌకర్యానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందిని ఎమ్మెల్సీ తెలిపారు. శ్రీశైలం, ముదిగుబ్బ, కడప -రాయచోటి పులివెందుల -రాయచోటి -తిరుపతి ఘాట్ సెక్షన్లతో పాటు ఇతర ఘాట్ సెక్షన్ల రూట్లో ఉచిత ప్రయాణం వర్తించదని ముందు ఇచ్చిన జిఒలో ప్రభుత్వం తెలియజేసింది. ప్రయాణికుల సౌకర్యార్థం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో మరికొన్ని బస్సులకు ఘాట్ మార్గాల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని జిఒ జారీ చేశారన్నారు. అడిగిన వెంటనే స్పందించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

'స్త్రీ శక్తి' సర్క్యులర్‌లో సవరణ చేయాలి

- ఘాట్ రోడ్లలో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వాలి
- సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రామమోహన్

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకం అమల్లో భాగంగా ప్రజా రవాణా సంస్థ పేరుతో కమిషనర్ ఇచ్చిన సర్క్యూర్‌లో 6వ అంశంలో ఘాట్ రోడ్‌లో ప్రయాణించే పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణానికి అనుమతి లేదని విడుదల చేసిన సర్క్యులర్ సవరించాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం అమలును సిపిఎం స్వాగతిస్తోందని తెలిపారు. జిల్లాలో కడప నుంచి రాయచోటికి, జమ్మలమడుగు నుంచి ముద్దనూరు, ముద్దనూరు నుంచి పులివెందులకు, మైదుకూరు నుంచి బ్రహ్మంగారిమఠం వరకు ఘాట్ రోడ్డు ఉన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ రూట్‌లలో వెళ్లే ఏ బస్సులో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం లేకపోవడం నిరాశకు గురి చేస్తుందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంలో ఇలాంటి నిబంధనలు వారిని నిరాశకు గురి చేస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా మహిళలు ప్రయాణం చేయడానికి వీలుగా చర్యలు చేపడుతున్నామని ప్రకటించి ఇలాంటి నిబంధనలు పెట్టడం సరైంది కాదన్నారు. మహిళలు తీవ్ర నిరాశకు గురి కావడమే కాకుండా ఆర్‌టిసి సిబ్బందిని, కండక్టర్లను ఇబ్బంది పెట్టే అవకాశాలు ఉంటాయని తెలిపారు. అలాంటి పరిస్థితులకు అవకాశం ఇవ్వకుండా తక్షణమే ఘాట్ రోడ్డు ఆపరేషన్ పేరుతో ఉన్న నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. సవరించి మళ్లీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దస్తగిరిరెడ్డి, నగర కమిటీ సభ్యుడు చంద్రారెడ్డి, పార్టీ నాయకుడు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పొలాల్లో పులి సంచరించలేదు

ప్రజాశక్తి - వేంపల్లె : అలిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని ఎద్దుల కొండ వెనుక భాగంగా ఉన్న పంట పొలాల్లో పులి సంచరించిన ఆనవాళ్లు లేవని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అటవీ శాఖ డిప్యూటీ రేంజర్ సుబ్బయ్య పేర్కొన్నారు. శుక్రవారం పగలే ఎద్దుల కొండ వెనుక వైపు పొలాల్లో సంచరిస్తున్న చిరుత పులిని చూసినట్లు ఆ ప్రాంత రైతులు అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజర్ సుబ్బయ్య పర్యవేక్షణలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ షాహీన్ భానుతో కలిసి సిబ్బంది ఆ ప్రాంత పొలాల్లో, మామిడి తోటల్లో జంతువుల అడుగులను పరిశీలించారు. మామిడి తోటల్లో పని చేసు కొంటున్న రైతులతో చర్చించి పగలు, రాత్రి సమయంలో అడవిమృగాలు తిరిగిన అడుగులను రైతులతో కలిసి సూక్ష్మంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ రేంజర్ సుబ్బయ్య మాట్లాడుతూ చిరుతపులి పాదముద్రలు కావని, ఒక అడవి కుక్క (వైల్డ్ డాగ్)కి చెందినవి అన్నారు.



ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులకు న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ ప్రశంసా పత్రాలు అందజేశారు. శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్, ఎస్‌పి, జెసితోపాటు జిల్లాలోని అధికారులు పాల్గొన్నారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి.



మంత్రి నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న డీఆర్ఓ

మారెడ్డి లతకు ఘన సన్మానం

ప్రజాశక్తి - వేంపల్లె

పులివెందుల జడ్‌పిటిసిగా విజయం సాధించిన మారెడ్డి లతకు శుభాకాంక్షలు చెబుతూ టిడిపి నేతలు ఘనంగా సన్మానించారు. శుక్రవారం పులివెందుల టిడిపి కార్యాలయంలో ఉన్న జడ్‌పిటిసిని టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, యవనేత సింగారెడ్డి శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. అనంతరం లత మాట్లాడుతూ టిడిపి కుటుంబ సభ్యుల అందరి సహకారంతో జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో గెలిచినందుకు సంతోషంగా ఉందని, మీ సహకారం మరిచిపోనని పేర్కొన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. పులివెందులలో టిడిపిని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని ఆమె కోరారు. కార్యక్రమంలో గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్, ఎల్‌బిఆర్ భాస్కర్‌రెడ్డి, తక్కల షరీఫ్, వార్డు సభ్యుడు కంతూరి వెంకటేష్, కమతం హరికుమార్‌రెడ్డి, చంద్రశేఖర్, యాసిన్, రాహుల్, గంగధర్‌రెడ్డి, షరీఫ్, గొటూరు నాగభూషణం, భాస్కర్, వేణుగోపాల్‌రెడ్డి, శివశంకర్, మదార్ పాల్గొన్నారు.



జడ్‌పిటిసి లతకు స్వీట్ తినిపిస్తున్న మేదర రవికుమార్

ఘనంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు

జిల్లాలో 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో మువ్వెన్నల జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులతో ర్యాలీలు, దేశనాయకులు వేషధారణలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వక్తలు స్వాతంత్ర్య దినోత్సవం గురించి వివరించారు.


మైదుకూరులో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే పుట్టా, విద్యార్థులు

ప్రజాశక్తి- ప్రొద్దుటూరు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సభ్యులు డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నల్లబెల్లి హిమబిందు, సిఓ ఎంవి సుబ్బారెడ్డి, డిహెచ్‌ఈఓ శోభారాణి, నరేష్, వంకథార నరేంద్రరావు, ఆరోగ్య కార్యదర్శులు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు. దేశంలో అందరూ కలిసి జరుపుకునే పండుగ స్వతంత్ర


కడప హెలెన్ కెల్లర్ పాఠశాలలో...

దినోత్సవం అని టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు చింతకుంట కుతుబుద్ధి, 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి పేర్కొన్నారు. సచివాలయ పరిధిలోని ఉర్దూ పాఠశాలలో జెండా వందనం చేశారు. కార్యక్రమంలో వార్డు ప్రజలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మైదుకూరు రూరల్ : మైదుకూరు నాలుగు రోడ్ల రాయల్ కూడలి వద్ద ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు దేశ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్నారు. జాతీయ గీతాలాపనతో ఆ ప్రాంతం దేశభక్తితో మార్మోగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనపాల జగన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మైదుకూరు పురపాలక కార్యాలయం, కడప రోడ్డులోని 5వ సచివాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కమిషనర్ శ్రీనివాసులురెడ్డి, నిరంజన్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం : మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలతోపాటు అన్ని పాఠశాలల్లో మూడు రంగుల జెండాను ఘనంగా ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లో ఆయా అధికారులు జెండాను ఎగురవేశారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి జెండాను ఎగరవేసి సెల్యూట్ చేశారు. టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి జెండాను ఎగరవేశారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తహశీల్దార్ జాన్‌వెస్లీ, ఎస్‌ఐ


లింగాలలో జెండా వందనం చేస్తున్న తహశీల్దార్ ఈశ్వరయ్య

శివప్రసాద్, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ మల్లికార్జున, టిడిపి నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి, ఎస్సార్ శ్రీనివాసులరెడ్డి, పూజా శివయ్య యాదవ్, పుటాల శివ, సుధాకర్, తెలుగు యువత అధ్యక్షులు సన్నపురి శ్రీను, గంగరాజు, నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. అహోబిలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, మినీ సెక్రటేరియట్‌లో ఆర్‌డిఓ చిన్నయ, టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవి, వైసిపి కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, డిఎస్‌పి కార్యాలయంలో డిఎస్‌పి మురళి నాయక్, పట్టణ, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సిఐలు చాంద్‌బాషా, వెంకటరమణ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కృష్ణమూర్తి, ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు.

చాపాడు : చాపాడు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో ఎంపిపి టి.లక్షుమయ్య మూడు రంగుల జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దార్ రామకుమారి జెండా వందనం చేసి, పావురాన్ని ఎగురవేసి స్వాతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఎఓ దేవీ పద్మలత,


కడప కోర్టు ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న బార్ అసోసియేషన్ నాయకులు


కడప రెడ్డి సరస్వతి పాఠశాలలో జెండా ఆవిష్కరణ


కడప బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో..


డిసిసి కార్యాలయంలో..

గ్రంథాలయంలో గ్రంథాలయ శాఖ అధికారి శివశంకర్‌రెడ్డి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. చిన్నగురువలూరు శ్రీస్వామి వివేకానంద పాఠశాల, గాయత్రి పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ వీర కిషోర్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గైర్హాజరయ్యారు. సిబ్బంది మఠం మండలం వెళ్లారని తెలిపారు. అయితే ఆయన అక్కడ కూడా వేడుకల్లో పాల్గొనలేదని తెలిసింది. మండల పరిధిలోని అధికారులకు ఆదర్శంగా నిలవల్సిన ఎంపిడిఓ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గైర్హాజరు కావడం ఏమిటని కిందిస్థాయి సిబ్బంది చర్చించుకుంటున్నారు. కార్యక్రమంలో ఎఓ రామానుజం, ఎంఇఓలు రవిశంకర్, వంశీకృష్ణ, ఉపాధి ఎపిఓ జగదీశ్వర్‌రెడ్డి, డిటి కృష్ణారెడ్డి, ఆర్‌ఐ శివశంకర్‌రెడ్డి, విఆర్వోలు పాల్గొన్నారు.

వేంపల్లె : మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రయివేటు విద్య సంస్థల్లో, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు సందర్భంగా జెండా వందనం చేశారు. నాలుగు రోడ్ల కూడలిలో మర్కస్ మసీదు ఆవరణలో ఉన్న దారుల్ ఉల్మ్ మదరాసాలో జెండా వందనం మసీదు కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్, మహమ్మద్ రఫీ, బిఎస్ షేక్షావలి, ఎంహెచ్ పిఎస్ పులివెందుల అధ్యక్షుడు మహబూబ్ బాషా చేశారు. పులివెందుల రోడ్డులోని బిస్మిల్లా నగర్‌లో ఉన్న రెహమానియా మదరాసాలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు షబ్బీర్ వలి, మౌలానా మహమ్మద్ రఫీ జెండాను ఎగుర వేశారు. ఉషాకిరణ్ పాఠశాలలో కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, శ్రీ చైతన్య పాఠశాలలో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, నారాయణ విద్యా సంస్థల్లో ఆవరణలో పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి, స్వామి వివేకానంద పాఠశాలలో కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి, శ్రీనివాస పాఠశాలలో కరస్పాండెంట్ కేశవులు, వికాస్ పాఠశాలలో కరస్పాండెంట్ నజీర్, తేజా పాఠశాలలో కరస్పాండెంట్ మహదేవరెడ్డి, సంసిద్ పాఠశాలలో, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిడిఓ కార్యాలయంలో జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ హరినాథ్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో సిఐ నర్సింహులు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎఓ శివశంకర్‌రెడ్డి, ఎంఆర్‌సి భవనంలో ఎంఇఓ వెంకటరామిరెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు.

ఖాజీపేట : స్వాతంత్ర దినోత్సవ వేడుక కార్యక్రమాన్ని ప్రభుత్వ శాఖల


కడప కెఎల్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థుల ర్యాలీ

అధికారులు,ప్రయివేట్ విద్యాసంస్థలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో వైసిపి నాయకులు రాఘవరెడ్డి, మురళీ మోహన్‌రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సాయితేజ పాఠశాలకు చెందిన విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు ప్రదర్శించారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గున్నంపాటి వెంకటరమణ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పత్తూరులో ఉప సర్పంచ్ ముత్తూరు రమణ జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. మిడుతూరు గ్రామ సచివాలయంలో కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ ఇట్టెం శ్రీరాముల యాదవ్ జండా వందనం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముద్దనూరు : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పోలీస్‌స్టేషన్, అటవీశాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు త్రివర్ణ పతాకానికి వందనం చేశారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పది పరీక్షల్లో ఉత్తమ స్థానాల్లో నిలిచిన వారికి విశ్రాంత శాస్త్రవేత్త దివాకర్‌రెడ్డి చేతుల మీదుగా మాజీ ప్రధాన కార్యదర్శి కెవిస్ జవహర్‌రెడ్డి అవార్డును అందజేశారు. పామిడికి చెందిన ఎం.ఖాదర్ బీ నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.4 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ప్రొద్దుటూరుకు చెందిన డాక్టర్ వైవి రామమునిరెడ్డి ముగ్గురు విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.7వేలు, ద్వితీయ బహుమతి రూ.5వేలు, తృతీయ బహుమతిగా రూ.3వేలు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

చక్రాయపేట : చక్రాయపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ చంద్రశేఖర్ జెండా వందనం చేశారు. నాగలగట్టుపల్లె జనజాగృతి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామచంద్రారెడ్డి, తహశీల్దార్ కార్యాలయం వద్ద పి విజయకుమారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మాధవి బాలకృష్ణ, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ షేక్ రంతు బాషా, ఎంఇఓ కార్యాలయం వద్ద ఎంఇఓ వెంకటసుబ్బయ్య, ఐటిఐ వద్ద ప్రిన్సిపల్


కడప సాయిబాబా పాఠశాలలో..


పులివెందులలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి


బి. మఠంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న ఎంపిపి వీరనారాయణరెడ్డి


వై.రాధాకృష్ణయ్య, గండి క్షేత్రంలో చైర్మన్ కావలి కృష్ణతేజ, దేవస్థాన సహాయ కమిషనర్ వెంకటసుబ్బయ్య, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి, మాజీ చైర్మన్ వెంకటస్వామి సిబ్బంది జండా వందనం చేశారు. ఆయా పాఠశాలలు, వసతిగృహాల్లో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. మహదేవపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెడల్స్ అందించినట్లు హెచ్‌ఎం రవికిరణ్ తెలిపారు. కార్యక్రమంలో సురభి ఉపసర్పంచ్ దాసరి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ చలపతి, గొంది మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి, ఎఓ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శులు, అన్ని కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లింగాల : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఈశ్వరయ్య జాతీయ జెండాను ఎగురవేశారు పోలీసుస్టేషన్‌లో ఎఎస్‌ఐ నాగేశ్వరరెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి రమాదేవి జెండాను ఎగురవేశారు. పాఠశాలు, కళాశాలల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.

సింహాద్రిపురం : మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రవికుమార్, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సాయినాథ్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, శ్రీవివేకానంద హైస్కూల్‌లో కరస్పాండెంట్ ఖాదరవల్లి, డైరెక్టర్ జాఫర్ జాతీయ జెండా ఎగురవేశారు.

వేముల : వేముల మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆయా అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటానికి పూలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో తహశీల్దార్ రెడ్డి లక్ష్మి, డిటి జగదీష్, ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్, విద్యుత్ సిబ్బంది, ఇసి మధుసూదన్‌రెడ్డి, పిఆర్ ఎఇ అబ్దుల్లా, హౌసింగ్ ఎఇ హరీష్, ఎంపిడిఓ కార్యాలయ, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగులో ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మున్సిపల్ కార్యాలయం, పార్టీ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, అన్న క్యాంటీన్ల వద్ద జెండా ఎగురవేశారు. టిడిపి కార్యాలయం వద్ద


వైవీయూలో జెండా వందనం...

మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున ఆపార్టీ కార్యాలయం వద్ద, ఆర్‌డిఓ సాయిశ్రీ ఆయా కార్యాలయంలో, జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి భార్గవి కోర్టు ఆవరణలో, వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

పులివెందుల రూరల్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. టిడిపి కార్యాలయంలో పులివెందుల నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి బీటెక్ రవి, పులివెందుల జడ్‌పిటిసి సభ్యురాలు లత, పులివెందుల మెజిస్ట్రేట్ కార్యాలయంలో జడ్జి, డీఎస్పీ కార్యాలయంలో మురళినాయక్, అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ చాంద్‌బాషా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జడ్‌పిటిసి లత పట్టణంలోని పుష్పగిరి పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఓబుల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె : స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. తహశీల్దార్ నాగేశ్వరరావ, ఎంపిడిఓ కులాయిబాబు, ఇఓపిఆర్‌డి వెంకట సుబ్బారెడ్డి, ఊటుకూరు వ్యవసాయ పరిశోధనప కేంద్రం సమన్వయ కర్త వీరయ్య తమ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు. భారత్ మహిళ డిప్లమా కళాశాల చైర్మన్ ఫరూక్, పోలీస్ స్టేషన్ సిఐ శంకర్ నాయక్, ఎస్‌ఐ శ్రీనివాసులు రెడ్డి, ప్రభుత్వాస్పత్రి వైద్యులు డాక్టర్ రాఘవేంద్ర జాతీయ జెండాను ఎగరవేశారు.

కమలాపురం టౌన్ : నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మెన్ మార్పురి మేరి అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి హాజరై మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ప్రహల్లాద, కౌన్సిలర్లు, నగర పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **చెన్నూరు :** మండలంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చీర సురేష్


కడప పుష్పగిరి పాఠశాలలో జెండా వందనం చేస్తున్న వివేకానందరెడ్డి



కడప గురుకుల్ విద్యాపీఠ్‌లో....

యాదవ్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సరస్వతి, చెన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకటసుబ్బయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. అన్ని ప్రభుత్వ ప్రభుత్వం కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరేసి జాతీయగీతం ఆలపించారు. ఆర్ఆర్ పాఠశాలలో కరస్పాండెంట్ టీఎం పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేసి విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఇఒపిఆర్డిఇ సురేష్ బాబు, ఎంఇఒలు గంగిరెడ్డి, సునీత, ఎంపిటిసి నాగిరెడ్డి, మండలాధ్యక్షుడు కల్లూరు విజయ భాస్కర్‌రెడ్డి, నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కాశినాయన:** స్వతంత్ర సమరయోధులను ఎన్నటికీ మరువరాదని నర్సాపురం సబ్ ఇన్‌స్పెక్టర్ యోగేంద్ర అన్నారు. మండల కేంద్రమైన నరసాపురంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలు నరసాపురం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. యోగేంద్ర జండా ఆవిష్కరణ చేశారు. తహశీల్దార్ వెంకటసుబ్బయ్య, ఎంపిడిఓ మైథిలి తమ కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు.

ఒంటిమిట్ట: 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని అన్ని కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా పాఠశాలల విద్యార్థులు ఒంటిమిట్టలో ర్యాలీ నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలి

ప్రజాశక్తి -కడప సిటీ

ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని కడప ప్రభుత్వ మెడికల్ కళాశాల (రిమ్స్) ప్రిన్సిపల్ డాక్టర్ టి.జమున సూచించారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాలలో ఆమె జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జన కోసం ఆంగ్లేయులతో పోరాడిన మహనీయుల త్యాగ ఫలాలను ప్రతి ఒక్కరూ గుర్తుం చుకోవాలని చెప్పారు. దేశ ప్రతిష్టలను మరింత ఇనుమడి ంపజేసేందుకు నేటి తరం యువత నడుంబిగించాలని విద్యార్థులకు సూచించారు. వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం. నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ గౌరవ వందనం స్వీకరించారు. వైస్ ప్రిన్సిపళ్లు డాక్టర్ విజయ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ పెంచ లయ్య, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.


కడప ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ జమున


కడప డిఎం నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న జంబారపు రాజు


వల్లూరు పాఠశాలలో..


వేంపల్లె మదరసాలో..



దేశ నాయకుల వేషధారణలో కడప నాగార్జున మోడల్ స్కూల్ విద్యార్థులు


వైసిపి జిల్లా కార్యాలయంలో..

ప్రతిభ చూపిన విద్యార్థులకు పారితోషికాలు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యా ర్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులను దాతలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అంద జేశారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యా యులు రమణ మాట్లాడుతూ గతేడాది పదవ తరగతి విద్యార్థిని వి.శిరీషకు యర్రంరెడ్డి ఈశ్వర ప్రసాద్‌రెడ్డి రూ.10,116 ఆయన తమ్ముడు యర్రంరెడ్డి వీరభద్రారెడ్డి చేత అందించారు. 1992-93 బ్యాచ్ పూర్వ విద్యార్థి, ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఇమ్మానియేల్ రూ.5,116 రెండవ బహుమతిని ఎం.కీర్తనకు శ్రీనివాసులు చేత అందజేశారు, సన్‌రైజ్ ఫైనాన్స్ అధినేత కె.శ్రీనివాసరెడ్డి రూ.5,116ను పదిలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ఐదు మంది విద్యార్థులకు, వారసి ఆక్సిజన్ అధినేత కొండ్రెడ్డి వాసుదేవరెడ్డి కుమారుడు సునీల్‌కుమార్‌రెడ్డి ఒక్కొక్క విద్యార్థికి రూ.1,116ను అందజేశారు. 550 మార్కులకు పైన సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు ఉపాధ్యాయురాలు శ్రీదేవి ఒక్కొక్క విద్యార్థికి రూ.1,000 అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రఓబుళరెడ్డి, చాంద్‌బాషా, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పట్టణంలోని గౌతమ్ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను ముందుగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. వేషధారణతో విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ రఘురామిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


గౌతమి స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు

అమృతకు రూ.లక్ష అందజేత

చాపాడు : చాపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో 2025 మార్చిలో 10వ తరగతి పరీక్షల్లో 553 మార్కులు సాధించి మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన అమృత రూ.లక్ష చెక్కు అందుకుంది. పాఠశాల పూర్వ విద్యార్థి కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రణీత్ నరేంద్ర విద్యార్థికి ప్రోత్సాహంగా రూ.లక్ష చెక్కును శుక్రవారం అందజేశారు. రెండవ స్థానంలో నిలిచిన ఇంద్రసేనకు రూ.30 వేలు, మూడవ స్థానంలో నిలిచిన జాహ్నవికి రూ.10వేలు అందజేశారు. అలాగే పాఠశాలలోని విద్యార్థులందరికీ వ్యాయామ దుస్తులు, వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణీత్ నరేంద్ర మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు చేతనైన సాయం ప్రతి ఒక్కరూ చేయాలని సూచించారు. ఈ విద్యార్థులకు ఆయుర్వేద వైద్యులు రవికుమార్ రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు నగదు బహుమతి అందజేశారు. అనంతరం పాఠశాల సిబ్బంది దాతలను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహబూబ్ బీ, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


రూ.లక్ష చెక్కును అందుకుంటున్న అమృత

చక్రాయపేట : మండలంలోని చిలేకంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో మొదటి, రెండవ, మూడవ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందజేసినట్లు ప్రధా నోపాధ్యా యురాలు పి.శ్రీదీప తెలిపారు. ముందుగా పాఠశాలలో స్వాతంత్ర్య దినో త్సవ సందర్భంగా జెండా వందనం చేశారు. చిలేకంపల్లె దళితవాడకు చెందిన చిన్నికి, అదే గ్రామానికి చెందిన సంతోష్‌కు, చిలేకంపల్లె పెద్దూరు గ్రామానికి వెంకట గణేష్‌కు అదే గ్రామానికి చెందిన రిటైర్ ఉపాధ్యాయుడు లోకనాథరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పటికీ విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందించాలని తపనతో వెంకటరమణతో అందజేశారు. మొదటి బహుమతిగా రూ.5వేలు, రెండవ బహుమతిగా రూ.3వేలు, మూడవ బహుమతిగా రూ.2 వేలు పంపించారు. అదే గ్రామానికి చెందిన జనార్ధన ఆరేళ్లుగా చైతన్యం రావాలని ఉద్దేశంతో విద్యార్థులకు రూ.2 వేలు, రూ.1,500, రూ.వెయ్యి అందజేశారు. సుండుపల్లెలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ డాక్టర్ బాబు రెడ్డివారిపల్లె గ్రామానికి చెందిన రామాంజనేయరెడ్డితో రూ.5,116, రూ.3,116, రూ.2,116 పంపించారు. స్కూల్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి, దేశాయ్ గంగిరెడ్డి, మారెళ్ళమడక సింగల్ విండో అధ్యక్షుడు రామాంజనేయరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

ఖాజీపేట : మండల పరిధిలోని కొత్త నెల్లూరు సమీపంలో ఉన్న బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడి వేషధారణలు, ఉట్టికొట్టే కార్యక్రమం ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేత ముఖ్య అతిథులుగా కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు, 'బీరం'పాఠశాల యాజమాన్యం